# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 21-07-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు నుంచి ప్రారంభమవుతాయి.**
2. **ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.**
3. **తెలంగాణలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు**
4. **ఆంధ్రప్రదేశ్‌లో 4 కోట్ల మందికి పైగా కాన్సర్ పరీక్షలు నిర్వహించామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.**
5. **రైతులు పామాయిల్ పంట సాగుచేసేలా అధికారులు కృషి చేయాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.**

==========================

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు నుంచి ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిన్న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పార్లమెంటు ఉభయ సభలు సజావుగా సాగేలా సహకరించాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలను కోరింది. సమావేశం అనంతరం కిరణ్ రిజుజు పాత్రికేయులతో మాట్లాడుతూ...

వాయిస్ .. 29. సెకన్లు

కాగా ఈ రోజు నుంచి వచ్చే నెల 21వ తేదీ వరకు పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయి.

-------------------------

తెలంగాణలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజులు ముఖ్యమంత్రితో నిన్న హైదరాబాద్ లో సమావేశమయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై వారు ముఖ్యమంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వరంగల్‌కు క్రికెట్ మైదానం, క్రీడా పాఠశాలలను మంజూరు చేస్తామని తెలిపారు.

-------------------------

ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గుంటూరులో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్.. 29 సెకన్లు

---------------------------

తిరుపతిలో వచ్చే నెలలో పర్యాటక సదస్సును నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కాకినాడలో నిర్వహించిన ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రజల భాగస్వామ్యం–పిపిపి విధానంలో చేపడుతున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధిలో ఈవెంట్ మేనేజ్మెంట్ భాగం కావాలని సూచించారు. శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు స్పష్టమైన కార్యాచరణను రూపొందించామని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడలలో నిర్వహించిన తరహాలో తిరుపతిలోనూ టూరిజం కాన్ క్లేవ్ ను నిర్వహిస్తామన్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో 4 కోట్ల మందికి పైగా కాన్సర్ పరీక్షలు నిర్వహించామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ అన్నారు. గుంటూరులో నిర్వహించిన ఆరోగ్య భారతి ఆంధ్రప్రదేశ్ కార్యకర్తల ప్రాంత శిక్షణా కార్యక్రమంలో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాన్సర్ నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. కర్నూలులో కాన్సర్ ఇనిస్టిట్యూట్ ని అందుబాటులోకి తెచ్చామని మంత్రి తెలుపుతూ,

వాయిస్ ..28 సెకన్లు

---------------------------

రైతులు పామాయిల్ పంట సాగు చేసేలా ప్రోత్సహించేందుకు అధికారులు కృషి చేయాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ అధికారుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, . రైతు వేదికల వద్ద మండల వ్యవసాయాధికారులకు కార్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా పరికరాలను అందజేస్తామని మంత్రి తెలిపారు.

---------------------------

ఇస్రో సాధిస్తున్న విజయాలకు శాస్త్రవేత్తల సమష్టి కృషే కారణమని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ–ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్, మాన్యుఫాక్చరింగ్ –ట్రిపుల్ ఐటీ డీఎం కళాశాల ఏడో స్నాతకోత్సవంలో ఆయన నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణన్ మాట్లాడుతూ, భారతదేశం 2035 నాటికి సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయనుందని చెప్పారు. 2040వ సంవత్సరంలో మనిషిని చంద్రుడిపైకి పంపి తిరిగి భూమిపైకి తీసుకొస్తామని వివరించారు.

---------------------------

అమరావతి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు. విజయవాడలోని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ– సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో అమరావతి నిర్మాణ పనులపై మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతిలో జరుగుతున్న భవనాల నిర్మాణాలు, రహదారులు, ఇతర అభివృద్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, వర్షాకాలం దృష్ట్యా నిర్మాణ పనులు జాప్యం లేకుండా అవసరమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. కాగా అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో మంత్రి ఈరోజు పరిశీలిస్తారు.

---------------------------

భారత చెస్ క్రీడాకారిణి, గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి జార్జియాలోని బటుమిలో జరుగుతున్న మహిళల చెస్ ప్రపంచ కప్ 2025లో సెమీఫైనల్‌కు చేరుకున్నారు. చెస్ ప్రపంచ కప్‌లో సెమీఫైనల్ కు చేరిన భారతీయ క్రీడాకారిణిగా కోనేరు హంపి నిలిచారు. నిన్న జరిగిన ఆటలో చైనాకు చెందిన యుక్సిన్ సాంగ్‌పై విజయం సాధించింది. కాగా సెమీఫైనల్లో చైనాకు చెందిన లీ టింజీతో హంపి పోటీ పడనున్నారు.

---------------------------

పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాని ఆనుకొని ఉన్న కోస్తాంధ్రప్రదేశ్ మీదుగా ఉపరితల ఆవర్తనం నెలకొని ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశముందని పేర్కొంది. రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితుల గురించి వాతావరణ శాఖ అధికారి జి.లక్ష్మి తెలియజేస్తూ...

వాయిస్ 25 సెకన్లు

మరోవైపు తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈరోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

======================